జర్నలిస్టులు కావలెను

క్రైం కౌంటర్ తెలుగు దినపత్రిక గత 15 సంవత్సరాలుగా పత్రికా రంగంలో ప్రత్యేక గుర్తింపు కలిగిన క్రైం కౌంటర్ తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు ఆసక్తి, అనుభవం కలిగిన జర్నలిస్టులు కావలెను.



APTEL /25/A2478

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

గుంటూరు సంపుటి : 02 సంచిక : 242 సోమవారం 11- 05 - 2026 పేజీలు : 4 వెల. 2/-



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


## పవన్ కల్యాణ్ నివాసానికి ప్రధాని మోదీ



**హైదరాబాద్, మే 10 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కొద్దిరోజుల క్రితం శస్త్ర చికిత్స చేయించుకున్న సంగతి తెలిసిందే. వైద్యుల సూచన మేరకు ఆయన ప్రస్తుతం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో పూర్తి విశ్రాంతిలో ఉన్నారు. ఆదివారం హైదరాబాద్ పర్యటనకు వచ్చిన ప్రధాని మోదీ ఉప ముఖ్యమంత్రి పవన్ ఇంటికి వెళ్లారు. పవన్‌ను పరామర్శించారు. పవన్ ఆరోగ్య పరిస్థితి గురించి ప్రధాని మోదీ అడిగి తెలుసుకున్నారు.

**ప్రధాని మోదీ పర్యటనపై పవన్ పోస్ట్..**

ప్రధాని నరేంద్ర మోదీ హైదరాబాద్ పర్యటన నేపథ్యంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఎక్స్ వేదికగా ఆదివారం ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. '9,400 కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి ప్రాజెక్టుల శంకుస్థాపన కోసం తెలంగాణకు విచ్చేస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి ఘన స్వాగతం. తెలంగాణలో మౌలిక సదుపాయాలు, రవాణా అనుసంధానం, యువతకు కొత్త అవకాశాలను సృష్టించటంతో పాటు రాష్ట్ర ప్రగతిని వేగవంతం చేయడానికి ఎన్‌డీఏ కేంద్ర ప్రభుత్వం చూపుతున్న నిబద్ధతకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. తెలంగాణ అభివృద్ధిపై నిరంతరం ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నందుకు జనసేన పార్టీ తరఫున ప్రధాని మోదీకి నా ధన్యవాదాలు' అని రాసుకొచ్చారు.

## సీఎం చంద్రబాబు ఇంటికి ప్రధాని మోదీ..

# పలు కీలక అంశాలపై చర్చ..

**హైదరాబాద్, మే 10 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ప్రధానమంత్రి నరేంద్రమోదీ హైదరాబాద్‌లో ఈ రోజు(ఆదివారం) పర్యటిస్తున్నారు. తన పర్యటనలో భాగంగా జూబ్లీహిల్స్‌లోని ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు నాయుడు నివాసానికి మోదీ వెళ్లారు. ప్రధాని స్వయంగా తమ ఇంటికి రావడాన్ని చంద్రబాబు కుటుంబం ప్రత్యేక సందర్భంగా భావిస్తోంది. ఈ సందర్భంగా ప్రధానికి సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ఆత్మీయ స్వాగతం పలికారు. ప్రధాని రాకను గురించి చంద్రబాబు ఇప్పటికే సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేసి తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. మోదీ పర్యటన రాజకీయంగా, వ్యక్తిగతంగా ప్రాధాన్యం సంతరించుకుంది.

**ప్రత్యేక ఏర్పాట్లు..**

ఇప్పటికే అనేక సందర్భాల్లో సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ప్రధాని మోదీతో సమావేశమైనప్పటికీ.. ఇరువురూ దీనిని ఓ గొప్ప సందర్భంగా చూస్తున్నట్లు పార్టీవర్గాలు చెబుతున్నాయి. ప్రధాని రాకను పురస్కరించుకుని ఇంటి వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు.



ప్రధాని మోదీకి స్వాగతం పలకడం నుంచి ఆతిథ్యం వరకు అన్ని విషయాలను మంత్రి లోకేశ్ స్వయంగా దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. ప్రధానికి అందించే విందులో తెలుగు సంప్రదాయం ప్రతిబింబించేలా ప్రత్యేక వంటకాలను సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. తెలుగు రాష్ట్రాల ఆతిథ్య సంప్రదాయాన్ని ప్రతిబింబించేలా మెనూ ఎంపిక చేసినట్లు పార్టీవర్గాలు చెబుతున్నాయి. ప్రధానికి అందించే విందులో ఏపీ, తెలంగాణ ప్రాంతీయ రుచులకు ప్రాధాన్యం ఇచ్చినట్లు సమాచారం.

2లో

## బెంగాల్‌లో తృణమూల్

# 'మెల్ట్‌డౌన్'..

### మమత, అభిషేక్‌లపై సొంత పార్టీ నేతల తిరుగుబాటు!




**కోల్‌కతా,మే 10 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో పెను మార్పులు కనిపిస్తున్నాయి. తృణమూల్ కాంగ్రెస్ లో మునుపెన్నడూ లేని విధంగా 'మెల్ట్‌డౌన్' పరిస్థితులు నెలకొన్నాయి. అధికారం కోల్పోవడంతోనే మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, ఆమె మేనల్లుడు అభిషేక్ బెనర్జీలపై సొంత పార్టీ నేతలే తిరుగుబాటు జెండా ఎగురవేస్తున్నారు. పార్టీ అంతర్గత కుమ్ములాటలు ఇప్పుడు ఒక్కొక్కటిగా రచ్చకెక్కుతున్నాయి.

2లో

# విజయ్ ప్రమాణస్వీకారం..

తమిళనాడు రాజకీయాల్లో సరికొత్త అధ్యాయం మొదలైంది. మే 4న వెలువడిన ఫలితాల్లో తమిళగ వెట్రి కళగం పార్టీ అధినేత విజయ్ 108 సీట్లు గెలుచుకుని సంచలనం సృష్టించారు. ఎన్నో సవాళ్లు, మరెన్నో రాజకీయ సమీకరణాల మధ్య ఎట్టకేలకు మే 10న ఆయన సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు. అయితే, ఈ అపురూప ఘట్టంలో అందరి కళ్లూ విజయ్ కుటుంబం కోసం వెతికాయి. కానీ, అక్కడ కనిపించిన దృశ్యాలు అభిమానులను తీవ్ర కలవరానికి గురిచేస్తున్నాయి. విజయ్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి సినీ రంగంతో పాటు, రాజకీయ ప్రతినిధులు భారీగా హాజరయ్యారు. ముఖ్యంగా స్టార్ హీరోయిన్ త్రిష అక్కడ చేసిన సందడి, సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి. అయితే, ఈ శుభకార్యంలో విజయ్



మొదటి భార్య సంగీత ఎక్కడా కనిపించకపోవడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. కేవలం భార్య మాత్రమే కాదు, కొడుకు జాసన్ సంజయ్, కూతురు దివ్య సాషా కూడా ఈ వేడుకకు దూరంగా ఉండడం గమనార్హం. ఒక స్టార్ హీరో కొడుకుగా కంటే, ఒక ముఖ్యమంత్రి వారసుడిగా జాసన్ సంజయ్ తండ్రి గెలుపుపై సోషల్ మీడియాలో కనీసం ఒక్క పోస్ట్ కూడా పెట్టకపోవడం అభిమానులను ఇబ్బందికి గురిచేస్తోంది. విజయ్ రాజకీయాల్లో అడుగుపెట్టినప్పటి నుంచి ఈ ప్రమాణ స్వీకారం వరకు వారసులెవరూ తండ్రి పక్కన నిలబడకపోవడం ఒక చేదు జ్ఞాపకమే అని చెప్పాలి. విజయ్ రాజకీయాల్లో బిజీగా ఉంటే, ఆయన కొడుకు జాసన్ సంజయ్ మాత్రం వెండితెర వెనుక తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నాడు.

2లో



## మహానాడు నిర్వహణ పార్టీకి సంబంధించినది:

**నెల్లూరు, మే 10 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** నెల్లూరు జిల్లాలో కోవూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఈ ఏడాది మహానాడు నిర్వహించాలని తెలుగుదేశం పార్టీ అగ్రనాయకత్వం నిర్ణయించింది. దీనిపై వైసీపీ నేతలు విమర్శలు గుప్పిస్న్?న్నారు. వైసీపీ నేతల విమర్శలపై ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ ఆదివారం నెల్లూరులో మండిపడ్డారు. మహానాడు నిర్వహణ పూర్తిగా టీడీపీకి సంబంధించిన విషయమన్నారు. ఏడాదికి మహానాడుని ఒక్కో జిల్లాలో నిర్వహిస్తామని చెప్పారు.

గతంలో ఒంగోలు, రాజమండ్రి, విశాఖపట్నం, కడప జిల్లాలో ఈ మహానాడు నిర్వహించారని గుర్తు

2లో

## గ్రామ పంచాయతీల అభివృద్ధిలో ఏపీకి జాతీయ గుర్తింపు.. పవన్ కల్యాణ్ ప్రశంసలు

**అమరావతి, మే 10 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జాతీయ స్థాయిలో మరో కీలక గుర్తింపు లభించింది. కేంద్రప్రభుత్వం ప్రకటించిన దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ పంచాయత్ సతత్ వికాస్ పురస్కార్--2025, నానాజీ దేశ్‌ముఖ్ సర్వోత్తమ్ పంచాయత్ సతత్ పురస్కార్--2025 అవార్డుల్లో దేశవ్యాప్తంగా ఏపీ రెండో స్థానం సాధించింది.

ఈ విజయంపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా ఎక్స్ వేదికగా


2లో



## మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత: వంగలపూడి అనిత

**కృష్ణా జిల్లా, మే 10 (క్రైమ్ కౌంటర్ న్యూస్)::** మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. తల్లుల త్యాగాలను మరవొద్దని పేర్కొన్నారు. అందరికీ మాతృదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈరోజు (ఆదివారం) కృష్ణా జిల్లా పెనమలూరు మండలం గోశాల వృద్ధ మహిళల ఆశ్రమంలో మదర్స్ డే వేడుకల్లో అనిత, ఎమ్మెల్యే

2లో




గుంటూరు, ప్రకాశం, విజయవాడ, కాకినాడ, అనంతపూర్, కడప ఎడిషన్లతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న క్రైం కౌంటర్ దినపత్రికలో వ్యాపార ప్రకటనలకు సంప్రదించండి. 9849707349

## బెంగాల్‌లో తృణమూల్ 'మెల్ట్‌డౌన్'.. మమత, అభిషేక్‌లపై సొంత పార్టీ నేతల తిరుగుబాటు!

బీజేపీకి రిజు దత్తా క్షమాపణలు.. సస్పెన్షన్ల పర్వం

పార్టీ ప్రతినిధిగా టీవీ చర్చల్లో చురుగ్గా పాల్గొనే రిజు దత్తా, ప్రస్తుత ముఖ్యమంత్రి సువేందు అధికారితో పాటు బీజేపీ నేతలకు క్షమాపణలు చెబుతూ వీడియో విడుదల చేయడం తాజా సంచలనం. గతంలో తాను చేసిన అనుచిత వ్యాఖ్యలన్నీ పార్టీ ఒత్తిడి వల్లే చేశానని ఆయన పేర్కొన్నారు. దీనిపై స్పందించిన టీఎంసీ.. రిజు దత్తాతో పాటు కోహినూర్ మజుందార్, కార్తీక్ ఘోష్‌లను ఆరేళ్ల పాటు పార్టీ నుంచి సస్పెండ్ చేసింది.

టికెట్ల కోసం రూ. 5 కోట్లు: మనోజ్ తివారీ సంచలన ఆరోపణలు

మాజీ క్రికెటర్, మాజీ మంత్రి మనోజ్ తివారీ చేసిన వ్యాఖ్యలు పార్టీని ఆత్మరక్షణలో పడేశాయి. 2026 ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఒక్కో అభ్యర్థి నుంచి రూ. 5 కోట్లు డిమాండ్ చేశారని ఆయన ఆరోపించారు. తాను ఆ డబ్బు ఇవ్వడానికి నిరాకరించానని స్పష్టం చేశారు. అంతేకాకుండా, సీనియర్ మంత్రి అరూప్ బిశ్వాస్‌పై విమర్శలు చేస్తూ.. ఆయనకు క్రీడల పట్ల కనీస అవగాహన లేదని, గత ఏడాది మెస్సీ పర్యటనలో ఆయన ప్రవర్తన వల్ల అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్ర పరువు పోయిందని మండిపడ్డారు.

అభిషేక్ బెనర్జీపై పెరుగుతున్న అసమ్మతి

పార్టీ ఓటమికి అభిషేక్ బెనర్జీ పనితీరు, సీనియర్ నేతలకు అందుబాటులో లేకపోవడమే కారణమని పలువురు నేతలు బాహాటంగానే చెబుతున్నారు. కృష్ణేందు నారాయణ్ చౌదరి (మాల్దా నేత) కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. సీనియర్ నేతలను గౌరవించకపోవడం, ఎవరికీ అందుబాటులో ఉండకపోవడం వల్లే మాల్దా వంటి చోట్ల పార్టీ దెబ్బతిందని అభిషేక్‌పై విరుచుకుపడ్డారు. అభిషేక్ బెనర్జీని కలవాలంటే నేతలు గంటల తరబడి వేచి చూడాల్సి వచ్చేదని కోహినూర్ మజుందార్ వ్యాఖ్యానించారు.

కీలక నేతల మౌనం

పార్టీలో ఇంత జరుగుతున్నా డెరెక్ ఒబ్రెయిన్, చంద్రిమా భట్టాచార్య వంటి కీలక నేతలు స్పందించడానికి నిరాకరిస్తున్నారు. మరోవైపు కూచ్ బెహార్ నేత రవీంద్రనాథ్ ఘోష్ కుమార్తె పాపియా ఘోష్ కూడా నాయకత్వంపై అసంతృప్తి వ్యక్తం చేయడంతో ఆమెపై క్రమశిక్షణ చర్యలు తీసుకునే యోచనలో పార్టీ ఉంది.

అధికారం కోల్పోవడంతో పాటు, ద్వితీయ శ్రేణి నాయకత్వానికి (అభిషేక్ బెనర్జీ) సీనియర్లకు మధ్య ఉన్న అగాధం ఇప్పుడు టీఎంసీ ఉనికినే ప్రశ్నార్థకం చేస్తోంది. అటు బీజేపీ నేతలు ఈ అసమ్మతి నేతలకు మద్దతు ఇస్తుండటం బెంగాల్ రాజకీయాల్లో మరో భారీ మార్పునకు సంకేతంగా కనిపిస్తోంది.

## విజయ్ ప్రమాణస్వీకారం.. వారసులు ఎక్కడ

హీరోగా ఎంట్రీ ఇస్తాడని అందరూ ఆశించినా, తండ్రికి భిన్నంగా మెగాఫోన్ పట్టుకున్నాడు జాసన్. టాలీవుడ్ యంగ్ హీరో సందీప్ కిషన్‌తో సిగ్మా అనే సినిమాను తెరకెక్కిస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ పూర్తయ్యిందని, పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయని సమాచారం. తండ్రి సీఎంగా చరిత్ర సృష్టిస్తే, కొడుకు దర్శకుడిగా ఏ స్థాయిలో మెప్పిస్తాడో చూడాలి. విజయ్ రాజకీయాల్లో ఒక యుద్ధాన్ని గెలిచి సీఎం కుర్చీని దక్కించుకున్నారు. కానీ, ఈ గెలుపు ఉత్సాహంలో ఆయన కుటుంబం కలిసి లేకపోవడం అభిమానులకు మింగుడుపడడం లేదు. వ్యక్తిగత జీవితంలో వివాదాలు ఎలా ఉన్నా, ఒక రాష్ట్రానికి సారథిగా విజయ్ ఎలాంటి పాలన అందిస్తారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

## ఘనంగా లూథరన్ క్రీస్తు దేవాలయం లో మదర్స్ డే వేడుకలు





**క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి పులిమెల మాణిక్యం** పల్నాడు జిల్లా,దుర్గి మండలం ముటుకూరు గ్రామంలోనీ లూథరన్ క్రీస్తు దేవాలయం నందు ఆదివారం మదర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పాస్టర్ మరియమ్మ అమ్మ,మహిళలతో ఆప్యాయంగా మమేకమయ్యారు.మదర్స్ డే సందర్భంగా స్త్రీల సమాజం ఆధ్వర్యంలో వినూత్నంగా నిర్వహించిన ఈ వేడుకల్లో మహిళలతో కలిసి కేక్ కట్ చేసి వారికి మాతృదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.లూథరన్ చర్చిలో పండగ వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా పాస్టర్ మరియమ్మ అమ్మ మాట్లాడుతూ,నిస్వార్థమైన ప్రేమకు నిలువుటద్దం అమ్మ అని అన్నారు.బిడ్డల ఎదుగుదల కోసం తన జీవితాన్నే ధారబోసే ప్రతి తల్లికీ మాతృదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.సమాజ నిర్మాణంలో తల్లుల పాత్ర వెలకట్టలేనిదని పేర్కొన్న ఆమె,మాతృదినోత్సవాన్ని జరుపుకోవడం ప్రతి ఒక్కరికీ గర్వకారణమన్నారు.ఆ దేవుడు కూడా మొదటి స్థానాన్ని తల్లికే ఇస్తాడన్నారు.తల్లి పడే కష్టాలు వర్ణనాతీతం అని,పిల్లలను మంచి స్థాయికి తీసుకెళ్లాలని తల్లి ఎప్పుడూ తపన పడుతుంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘ కాపరి రెవ.కటికల యేసుదానం,సంఘం డెలిగేటు మాచర్ల యేసయ్య,ఆల్టర్నేట్ డెలిగేట్ మాచర్ల జార్జి,పిసిసి మెంబర్స్,సంఘ పెద్దలు,స్త్రీల సమాజం,సంఘం యూత్, పాల్గొన్నారు.

## మహానాడు నిర్వహణ పార్టీకి సంబంధించినది: మంత్రి నారాయణ

చేశారు. నెల్లూరులో ఇప్పటి వరకు జరపలేదన్నారు. తమ అభ్యర్థన మేరకు ఈ ఏడాది నెల్లూరులో మహానాడు నిర్వహిస్తున్నారని వివరించారు. దీనిపై ఇతరులు వాఖ్యలు చేయటం హాస్యాస్పదంగా ఉందని చెప్పారు. నెల్లూరు జిల్లాలో మహానాడు నిర్వహణపై ఆ జిల్లా వైసీపీ అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. దీనిపై జిల్లాకు చెందిన టీడీపీ నేతలు ఇప్పటికే కాకాణికి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఆ క్రమంలో నెల్లూరు నగర ఎమ్మెల్యే నారాయణ కూడా కాకాణి వ్యాఖ్యలపై స్పందించారు. ఈ ఏడాది నెల్లూరు జిల్లాలో మహానాడు నిర్వహించాలని టీడీపీ నిర్ణయించింది. అందుకు కోవూరు నియోజకవర్గ పరిధిలోని ఇఫ్కో కిసాన్ సెజ్‌లోని ఖాళీ స్థలాన్ని వేదికగా ఎంపిక చేసింది. మే 27 నుంచి మూడు రోజుల పాటు ఈ మహానాడు నిర్వహిస్తారు. ఇవి మే 29వ తేదీతో ముగియనున్నాయి. ఈ మహానాడు ఏర్పాట్లపై పార్టీ అగ్రనాయకత్వం ఇప్పటికే 21 సమన్వయ కమిటీలను ఏర్పాటు చేసిన విషయం విదితమే.

## గ్రామ పంచాయతీల అభివృద్ధిలో ఏపీకి జాతీయ గుర్తింపు.. పవన్ కల్యాణ్ ప్రశంసలు

డిప్యూటీ సీఎం స్పందించారు.. స్థానిక సంస్థలను బలోపేతం చేయాలనే దృఢ సంకల్పంతో సీఎం చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను కేంద్రప్రభుత్వం గుర్తించడం గర్వకారణమని తెలిపారు.పంచాయతీ అభివృద్ధికి కేంద్రం గుర్తింపు..

గ్రామ పంచాయతీలు సాధించిన విజయాన్ని ప్రత్యేకంగా పవన్ కల్యాణ్ ప్రస్తావించారు. గ్రామస్థాయిలో పనిచేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామప్రజల సమష్టి కృషి వల్లే ఈ గుర్తింపు వచ్చిందని అన్నారు. వివిధ విభాగాల్లో జాతీయ స్థాయి అవార్డులు సాధించిన గ్రామ పంచాయతీల్లో శృంగవరం, బొక్కసంపాలెం, చెముళ్లపల్లి, గుండమాల పేర్లు నిలిచాయి. ఈ గ్రామాల సర్పంచ్‌లు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలకు పవన్ కల్యాణ్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు సమర్థవంతంగా అమలు చేయడం, ప్రజల భాగస్వామ్యంతో పంచాయతీ వ్యవస్థను బలోపేతం చేయడం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు.

సీఎం చంద్రబాబుకు పవన్ అభినందనలు

ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకి కూడా పవన్ కల్యాణ్ మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, గ్రామీణ ప్రగతి కోసం సీఎం అందిస్తున్న సహకారం కీలకమని అన్నారు. స్థానిక సంస్థలను బలోపేతం చేయడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని, ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని పవన్ కల్యాణ్ అభిప్రాయపడ్డారు.

## మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత: వంగలపూడి అనిత

బోడేప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడారు. ఆ ఆశ్రమంలో ఎంతమందోకి ఆశ్రయం కల్పిస్తున్నారని చెప్పుకొచ్చారు. చాలామంది మాతృమూర్తులు వారి పిల్లలకు దూరంగా ఉన్నారని తెలిపారు. వాళ్లకు ఒక చిన్న ఆనందాన్ని ఇవ్వాలని, వాళ్లందరి దీవెనలు పంచుకోవాలని ఈ ఆశ్రమానికి తాను వచ్చానని అన్నారు.వీళ్లందరి కళ్లలో కనిపిస్తున్న ఆనందం, వాసవి మహిళా మండలి నడుపుతున్న తీరు తనకు చాలా స్ఫూర్తిని ఇచ్చిందని హోంమంత్రి అనిత తెలిపారు. ఈ ఆశ్రమం తమదే అనే భావన వారిలో ఉందని చెప్పుకొచ్చారు. సమాజంలో తల్లికి ఇచ్చే గౌరవస్థానం ప్రపంచంలో ఎవరికీ లేదని వ్యాఖ్యానించారు. దేవుడు కూడా ప్రథమ స్థానాన్ని తల్లికే ఇచ్చారని ప్రస్తావించారు. అలాంటి తల్లులు ఎప్పుడూ ఇబ్బంది పడకూడదని సూచించారు. పిల్లలను కనిపెంచడానికి వాళ్లు ఎన్ని త్యాగాలు చేస్తారో అందరికీ తెలుసునని తెలిపారు. ఒక బిడ్డను కనడానికి తల్లి ఎంతగానో ప్రసవ వేదన పడుతోందని అన్నారు. అలాంటి తల్లులందరికీ ఒక ఆసరాగా నిలబడాల్సిన అవసరం మనందరిపై ఉందని చెప్పుకొచ్చారు. అందుకే ఈరోజు తన పిల్లలిద్దరినీ కూడా తీసుకువచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొనేలా చేశానని తెలిపారు. మహిళల విషయంలో మంత్రి నారా లోకేశ్ చూపుతున్న స్ఫూర్తిని కూడా మనం ఆదర్శంగా తీసుకోవాలని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.తల్లిని గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది: ఎమ్మెల్యే బోడే ప్రసాద్ సమాజంలో తల్లిని గౌరవించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ తెలిపారు. ఈ ఆశ్రమంలోని తల్లులందరిని ఒకసారి కలిసి వారి ప్రేమను పంచుకోవాలనే ఇక్కడికి వచ్చామని.. వారి కష్టసుఖాలు కూడా విన్నానని చెప్పుకొచ్చారు. ఈరోజు వృద్ధుల ఆశ్రమాలు ఎక్కువగా పెరుగుతున్నాయని.. ఆ అవసరం లేకుండా ప్రతి బిడ్డ కూడా తల్లిని చూసుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రతి ఒక్కరూ కూడా మహిళలను గౌరవించాలని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ అన్నారు.

## సీఎం చంద్రబాబు ఇంటికి ప్రధాని మోదీ.. పలు కీలక అంశాలపై చర్చ

మోదీ – లోకేశ్ అనుబంధంపై చర్చ..

రాజకీయాలకు అతీతంగా ప్రధాని మోదీకి నారా లోకేశ్‌తో ప్రత్యేక అనుబంధం ఉందనే చర్చ రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. గతంలో ఢిల్లీలో లోకేశ్‌ను స్వయంగా తన నివాసానికి ఆహ్వానించి ప్రధాని మోదీ సుమారు రెండున్నర గంటల పాటు సమావేశమైన విషయం అప్పట్లో రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఏపీ అభివృద్ధి, కేంద్ర–రాష్ట్ర సంబంధాలు, పెట్టుబడులు, అభివృద్ధి ప్రాజెక్టులపై కూడా చర్చ జరిగే అవకాశముంది.

సోషల్ మీడియాలో వైరల్..

ప్రధాని మోదీ రాకపై సీఎం చంద్రబాబు చేసిన ట్వీట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు ఈ సమావేశాన్ని చరిత్రాత్మకంగా అభివర్ణిస్తున్నారు. ప్రధాని మోదీకి తెలుగు సంప్రదాయ ఆతిథ్యం ఇవ్వడానికి నారా కుటుంబం చేస్తున్న ఏర్పాట్లు రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారాయి.

## రౌడీషీటర్లకు హెచ్చరిక: పద్ధతి మార్చుకోకుంటే కఠిన చర్యలు తప్పవు,??





**పెద్దపప్పూరు, మే 10:క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్** అనంతపురం జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఐపీఎస్, తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి ఐపీఎస్ ఆదేశాల మేరకు, పెద్దవడుగూరు సీఐ కె. రామసుబ్బయ్య సూచనలతో పెద్దపప్పూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఏ. చంద్రశేఖర్ రెడ్డి ఆదివారం రౌడీషీటర్లకు పెదపపూర్ పోలీస్ స్టేషన్లో ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ ఏ. చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తించే వారిపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. భవిష్యత్తులో ఎలాంటి అక్రమ, అసాంఘిక కార్యకలాపాల్లో పాల్గొన్నా, గ్యాంగ్ యాక్టివిటీలకు దిగినా సహించేది లేదని స్పష్టం చేశారు. ముఖ్యంగా మద్యం, మత్తు పదార్థాల దుర్వినియోగం చేస్తూ దౌర్జన్యాలు, ఘర్షణలకు పాల్పడితే కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవడమే కాకుండా రిమాండ్‌కు తరలిస్తామని హెచ్చరించారు. రౌడీషీటర్ల కదలికలపై నిరంతరం నిఘా ఉంటుందని, పద్ధతి మార్చుకుని సామాన్య ప్రజలలా జీవించాలని సూచించారు...

## మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు



**క్రైం కౌంటర్ న్యూస్ మాచర్ల పులిమెల మాణిక్య** మాతృమూర్తి మహిళా దినోత్సవము సందర్భంగా దళిత బహుజన భీమ్ సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయురాలు,సంఘ సంస్కర్త,కవయిత్రి సావిత్రిబాయి పూలే వర్ధంతి మార్చి 10న జరుపుకుంటారు.1897 మార్చి 10న ప్లేగు రోగులకు సేవ చేస్తూ ఆమె కన్నుమూశారు.స్త్రీ విద్య,దళితుల హక్కుల కోసం ఆమె చేసిన కృషి.ఆమె అక్షరాలు ఆయుధంగా,ధైర్యం దీపంగా సమాజంలోని అజ్ఞానంపై పోరాడారు.జ్యోతిరావు పూలేతో కలిసి మహిళల కోసం,బలహీన వర్గాల కోసం పాఠశాలలు స్థాపించారు.కుల,మత వివక్షలకు వ్యతిరేకంగా,స్త్రీ విద్యా వ్యాప్తికి తన జీవితాన్ని అంకితం చేశారు.ప్రతి సంవత్సరం మార్చి 10న ఆమె సేవలను స్మరించుకుంటూ,ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తారు.సావిత్రభా యి పూలే ఆశయాలను గుర్తు చేసుకోవడం,స్త్రీ విద్యను ప్రోత్సహించడం ఆమెకు ఇచ్చే నిజమైన నివాళి,దళిత బహుజన భీమ్ సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి..

## దేవుళ్ళకు ప్రతి రూపమే అమ్మ



**పెద్దవడుగూరు, మే 10 క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్** అమ్మ అన్నది కమ్మని మాట అది. ఎన్నెన్నో జన్మల మమతల మూట' అని ఒక సినీ కవి అమ్మ గొప్పదనాన్ని ఏనాడో చెప్పాడు. దేవుడే లేడనే మనిషి ఉన్నాడు కానీ, అమ్మ లేదనువాడు అసలే లేదని కూడా అదే కవి చెప్పాడు. ఈ చరాచర సృష్టిలో ప్రతీ జీవికి అమ్మ అయి ఉంటుంది. అంతేకాదు ప్రతీ జీవి జీవితం తన అమ్మతో కనెక్ట్ ఉంటుంది. అమ్మలేని ప్రపంచాన్ని ఊహించటం ఎంత కష్టమో అందరికీ తెలుసు. నవమాసాలు మోసి, కని, పెంచి పెద్దచేసి తన ఆశలను తన బిడ్డలో చూసుకుని మురిసిపోయే అమ్మను భగవంతుడి ప్రతిరూపంగా పేర్కొంటారు. ఒక్క మాటలో చెప్పాలంటే గుడి లేని దైవం అమ్మ. అలాంటి అమ్మను మరిచిన వాడు మరణించినవాడితో సమానమంటారు. ఈ సృష్టిలో అందమైనది ఏదైనా ఉంది అంటే అది అమ్మ నవ్వే. అమ్మ అంటే రేపటి మన భవిష్యత్ కోసం నిత్యం శ్రమించే శ్రామికురాలు. భగవంతుడు ఎక్కడ పడితే అక్కడకు రాలేక అమ్మను సృష్టించాడని మన వేదాలు చెప్తున్నాయి. ముస్లింలు దైవంగా భావించే పవిత్ర ఖురాన్లో కూడా స్వర్గం ఎక్కడ ఉంది. అంటే అమ్మ పాదాలకింద ఉందనే గొప్ప సందేశాన్ని ఇచ్చారు. ప్రపంచం. మొత్తం ఒక వైపు, అమ్మ మరో వైపు ఉంటే అమ్మ వైపే ఒరిగేను అని అమ్మ గొప్పదనాన్ని వివరించారు. స్వార్థం తెలియని కనులు, మోసం తెలియనిమనసు అమ్మది. తన కోసం ఆలోచించక, తనకోసం ఏదీ దాచుకోక మన 4. సంతోషాన్నే తన సంతోషంగా భావించే ఒకే ఒక్క దేవత అమ్మ, మనందరికీ ఈ జన్మలో దైవాన్ని చూసే భాగ్యం తల్లికి బిడ్డగా పుట్టడం. అమృతం పొందిన భాగ్యం అమ్మ పాలను సేవించడం. అంతటి మహత్తరమైనది అమ్మ. ఈ మదర్స్ డే రోజు అమ్మను సంతోషంగా ఉంచడమే మన పని అంటు కోసం ఈ రోజు కానుకలు, బహుమతులు ఇవ్వాల్సిన అవసరం లేదు. కడవరకు ప్రేమగా చూసుకుంటానన్న భరోసా ఒక్కటి చాలు. అదే అమ్మ ఋణం కొంతైనా తీర్చుకోవటానికి మనకు లభించే గొప్ప వరం అంటు అనన్య తరుపున అమ్మలందరికీ 'మదర్స్ డే' శు భాకాంక్షలు తెలిపింది.



## చీరాలలో విజయవంతంగా టాటా ఏస్ ఎక్స్ఎల్ లాంచింగ్

**చీరాల, మే 10 (క్రైమ్ కౌంటర్):** తిరుమల టాటా షోరూం ఎండీ కె. శ్రీధర్ ఆదేశాల మేరకు, జనరల్ మేనేజర్ జీఎం భరత్ ఆధ్వర్యంలో చీరాల తిరుమల టాటా షోరూంలో టాటా ఏస్ ఎక్స్ఎల్ వాహనం లాంచింగ్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని షోరూం మేనేజర్ రమేష్ బాబు నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చీరాల టూ టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు టాటా ఏస్ ఎక్స్ఎల్ వాహనాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా క్యాప్టివ్ కస్టమర్లు, డ్రైవర్లు, వాహన యజమానులు, ఫైనాన్స్ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సుమారు 40 మంది క్యాప్టివ్ కస్టమర్లు కార్యక్రమానికి హాజరుకాగా, లాంచింగ్ అనంతరం వారిలో 11 మంది వెంటనే వాహనం కొనుగోలుపై ఆసక్తి చూపడం విశేషంగా నిలిచింది. కార్యక్రమం విజయవంతం కావడంపై ఎండీ కె. శ్రీధర్ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కస్టమర్లు, ఫైనాన్స్ ప్రతినిధులు, డ్రైవర్లు మరియు షోరూం మేనేజర్ రమేష్ బాబును జనరల్ మేనేజర్ జీఎం భరత్ అభినందించారు.

## బ్రిడ్జిని ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రవీణ్





**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెద్దకూరపాడు న్యూస్ :** పెదకూరపాడు మండలం పాటిబండ్లలో 50 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన బ్రిడ్జిని ప్రారంభించిన పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ .వరదల సమయంలో పాత బ్రిడ్జి కొట్టుకుపోవడంతో వరదల నీరు పొలాల్లోకి వచ్చి ఇబ్బందిపడుతున్నామని ఎమ్మెల్యేకి చెప్పిన రైతులు.వెంటనే స్పందించి బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు చేపట్టిన ఎమ్మెల్యే.అతి తక్కువ సమయంలో బ్రిడ్జి నిర్మాణం పూర్తికావడంతో హర్షం వ్యక్తం చేసిన రైతులు.బ్రిడ్జి ప్రారంభోత్సవంతో రైతుల సమస్యలు తీరడంతో పాటు పాటిబండ్ల గ్రామానికి రాకపోకలు సులభంగా మారాయన్న ఎమ్మెల్యే.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య, పల్నాడు జిల్లా ఉపాధ్యక్షురాలు మహిళా నేత షేక్ ముంతాజ్, బాలిరెడ్డి మాస్టారు, మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## నందిగాం దాస్ కు నివాళి అర్పించిన అర్తిమల్ల

**: క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** పెదకూరపాడు మండలం తమ్మవరం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ ఎస్సీ నాయకులు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మరణించారు ఆయన భౌతికయాన్ని సందర్శించి నివాళులర్పించారు పల్నాడు జిల్లా సీనియర్ నాయకులు రమేష్ ఆ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని 5000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు గతంలో కూడా నందిగాం దాస్ కి రమేష్ 5,000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు

# పాస్ బుక్కులను అందించిన ఎమ్మెల్యే పాల్గొన్న ఎమ్మార్వో





**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** పెదకూరపాడు మండలం **75 తాళ్లూరులో** రైతులకు పాస్ పుస్తకాలను పంపిణీ చేసిన పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ .కొత్తగా ప్రభుత్వ రాజ ముద్రతో వచ్చిన పాస్ బుక్ లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే.గత ప్రభుత్వంలో రైతులను తీవ్రంగా ఇబ్బంది పెట్టి వారి భూముల పాస్ బుక్ ల పై జగన్ ఫొటోలను వేసుకున్నారన్న ఎమ్మెల్యే.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల శ్రేయస్సే లక్ష్యంగా అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందన్న ఎమ్మెల్యే. భూ హక్కు చట్టాన్ని రద్దు చేయడంతో పాటు ప్రభుత్వ రాజ ముద్రతో పాస్ బుక్ లను పంపిణీ చేయడం పై రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్న ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య, 75 తాళ్లూరు సొసైటీ చైర్పర్సన్ ఎటుకూరి రత్నకుమార్, సీనియర్ నాయకులు అర్తిమల్ల రమేష్, రాష్ట్ర మైనార్టీ మహిళ నేత నూర్జహాన్, ఎమ్మార్వో ధనలక్ష్మి మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## వధూవరులను దీవించిన భాష్యం లావణ్య





**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు అమరావతి న్యూస్ :** శనివారం అమరావతి మండలం ఎండ్రాయి గ్రామంలో షేక్ పెద్ద జాన్ సైదులు కుమారుడు వివాహమైన సందర్భంగా వారి నివాసానికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించిన పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ సతీమణి భాష్యం లావణ్య మరియు కుటుంబ సభ్యులు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మంచినేని రాజా, మైనార్టీ నాయకులు ప్రేమ్ సైదా, మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## చేనేత కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందించిన కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు



**వేటపాలెం, మే 10 (క్రైమ్ కౌంటర్):** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత చేపట్టిన సంక్షేమ పథకాలలో భాగంగా చేనేత రంగానికి చెందిన కుటుంబాలకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నట్లు రామన్నపేట తెలుగుదేశం పార్టీ మండల మాజీ అధ్యక్షుడు కర్ణ శ్రీనివాసరావు తెలిపారు.వేటపాలెం మండలం రామన్నపేట పంచాయతీ పరిధిలోని అర్హులైన చేనేత కుటుంబాలకు ప్రభుత్వం ఉచిత విద్యుత్ అందజేసిందన్నారు. 200 యూనిట్లకు తక్కువగా విద్యుత్ వినియోగించే చేనేత కుటుంబాలకు ఉచిత విద్యుత్, అలాగే ఇతర అర్హులైన కుటుంబాలకు 500 యూనిట్ల వరకు ప్రయోజనం కల్పించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చేనేత కుటుంబాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని పథకాలను అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వానికి, చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్యకు కర్ణ శ్రీనివాసరావు మరియు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.ప్రభుత్వం అందిస్తున్న ఈ సహాయం చేనేత కార్మికులకు ఆర్థికంగా ఊరటనిస్తోందని వారు పేర్కొన్నారు.

## జూన్ 12 వరకు హైకోర్టుకు వేసవి సెలవులు

**మే 14, 21, 28, జూన్ 4, 11లలో అత్యవసర కేసులు విచారణ.**




**ది 10 మే 2026. (బాపట్ల బ్యూరో రెడ్డి వర ప్రసాద్).** ఈ నెల 11 నుంచి జూన్ 12 వరకు హైకోర్టుకు వేసవి సెలవులు ప్రకటించారు. జూన్ 15న పూర్తిస్థాయిలో కార్యకలాపాలు తిరిగి ప్రారంభం కానున్నాయి. సెలవుల్లో అత్యవసర కేసుల విచారణకు వెకేషన్ బెంచ్లు ఏర్పాటు చేస్తూ రిజిస్ట్రార్ జనరల్ పార్థసారథి ఉత్తర్వులిచ్చారు. మొదటి దశలో మే 14, 21, 28 తేదీల్లో విచారణలు ఉంటాయి. హైకోర్టు న్యాయ మూర్తులు డాక్టర్ జస్టిస్ వై. లక్ష్మణరావు, జస్టిస్ మెడమల్లి బాలాజీ డివిజన్ బెంచ్, జస్టిస్ తుహిన్ కుమార్ సింగిల్ బెంచ్ విచారణ చేపడతారు. రెండో దశలో జూన్ 4, 11 తేదీల్లో విచారణలు జరగనున్నాయి. జస్టిస్ కె. సురేష్ రెడ్డి, జస్టిస్ హరిహరనాథ శర్మ డివిజన్ బెంచ్, జస్టిస్ ఎస్. సుబ్బారెడ్డి సింగిల్ బెంచ్లో కేసులను విచారిస్తారు. మరోవైపు డివిజన్ బెంచ్ కేసుల విచారణ పూర్తయ్యాక న్యాయమూర్తులు సింగిల్ బెంచ్ విధులనూ నిర్వహిస్తారు.

## గిరిజన తండాల్లో తాగునీటి కష్టాలపై అధికారులు స్పందించాలి.

**క్రైమ్ కౌంటర్ :నరసరావుపేట( ప్రతినిధి.జి.ఎం.కె. గాంధీ.)** వేసవి నేపథ్యంలో పల్నాడు జిల్లాలోని కొన్ని మండలాల్లో తాగునీటి కష్టాలు ఎక్కువగా ఉన్నాయని బొల్లాపల్లి, వెల్దుర్తి, దాచేపల్లి, రెంటచింతల, మాచర్ల మండలాల్లో తండాలు, పలు గ్రామాల్లో బోర్లు ఎండిపోయాయి. భూగర్భజలాలు అడుగంటుతున్నాయి. గతేడాది మార్చిలో వచ్చిన నీటి కష్టాలు ఈసారి మేలో మొదలయ్యాయి. ఏప్రిల్ చివరి వారం వరకు నెట్టుకొచ్చిన బొల్లాపల్లి మండల వాసులు బిందెడు నీటికోసం శ్రమిస్తున్నారని గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.శ్రీను నాయక్ అన్నారు.ఆదివారం పట్టణం లోని సిపిఐ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ బొల్లాపల్లి మండలం రేమిడిచర్లలో చిన్న చిన్న ట్యాంకులుంటే వీటికి సంబంధించిన బోర్లు ఎండిపోయాయి. ట్యాంకుల్లో చుక్కనీరు రావడం లేదని నాలుగు పెద్దట్యాంకుల్లో రెండు మాత్రమే పనిచేస్తున్నాయని అక్కడి తండా వాసులు చెబుతున్నారన్నారు. మిగతా రెండు పనిచే యడం లేదు. ఇప్పుడు ఈ రెండు ట్యాంకులే ఊరులోని సుమారుగా 10 వేల మంది జనాభాకు నీటి కష్టాలు తీరుస్తుందన్నారు.బొల్లాపల్లి మండలం గుమ్మనంపాడులో వ్యవసాయ బోరు నుంచి ట్యాంకర్ల ద్వారా అధికారులు నీరు సరఫరా చేస్తున్నారని పేర్కొన్నారు.జిల్లా అధికారులు నెల రోజుల క్రితం సమ్మర్ యాక్షన్ ప్లాన్ రూపొందించాం ఎటువంటి నీటి కష్టాలు రావని చెప్పిన అధికారులు గిరిజన తండాల్లో నీటి కష్టాలపై అధికారులు ఎందుకు స్పందించరని పలు ప్రశ్నలు సంధించారు. అధికారులు స్పందించకపోతే గిరిజన తండావాసులతో ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలు చేయవలసి వస్తుందని హెచ్చరించారు.








# లింగంగుంట్ల గ్రామంలో 81వ రోజు ప్రజల వద్దకు ప్రవీణ్



**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెద్దకూరపాడు న్యూస్ :** నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ప్రజల వద్దకు ప్రవీణ్ 100 రోజులు 100 గ్రామాలు కార్యక్రమాన్ని చేపట్టామని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. ప్రతి రోజు గ్రామాలకు వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. ప్రజల వద్దకు ప్రవీణ్ 100 రోజులు 100 గ్రామాలు కార్యక్రమాన్ని పెదకూరపాడు మండలం లింగంగుంట్లలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసం వల్ల రాష్ట్రం పూర్తిగా నష్టపోయిందని దానిని సరి చేసేందుకు కూటమి ప్రభుత్వానికి సంవత్సరం పెట్టిందన్నారు. అనంతరం గ్రామాలకు లింక్ రోడ్లు,సీసీ రోడ్లు,డ్రైన్ ల నిర్మాణం కోసం కృషి చేస్తున్నట్టు తెలిపారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత కష్టపడి నియోజకవర్గానికి నిధులు తెచ్చి అభివృద్ధి పనులు చేస్తున్నట్టు చెప్పారు. ప్రజల వద్దకు ప్రవీణ్ 100రోజులు 100 గ్రామాలు కార్యక్రమంలో భాగంగా ప్రజల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలు వెంటనే పరిష్కారమయ్యేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సమయం పట్టే సమస్యలను నిర్ణీత సమయంలో పరిష్కరించాలని సూచించారు. గ్రామాల్లో ఉన్న లింక్ రోడ్లను నిర్మించడంతో పాటు డొంక రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తున్నామన్నారు. గ్రామ సచివాలయ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించి గ్రామాన్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. గ్రామంలో వీధి లైట్లు,విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కూటమి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా పనిచేయాలని సూచించారు. గ్రామ ప్రజలతో మమేకమై వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా పనిచేయాలన్నారు. గ్రామ నాయకులతో సమావేశమై కలిసి కట్టుగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. గ్రామంలోని కార్యకర్తల ఇళ్లలో జరిగిన కార్యక్రమాల నేపథ్యం వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాలతో మాట్లాడారు. కార్యకర్తలకు ఎలాంటి సమస్య తలెత్తినా వారికి అండగా నిలుస్తామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య, నియోజకవర్గ యువ నాయకులు లింగంగుంట్ల గ్రామానికి చెందిన మేదరమెట్ల సౌమిత్ చౌదరి, పల్నాడు జిల్లా ఉపాధ్యక్షురాలు మహిళా నేత షేక్ ముంతాజ్, రాష్ట్ర మహిళా నాయకురాలు నూర్జహాన్, మండల సీనియర్ నాయకులు వడ్లమూడి చిన్న మండల,గ్రామ అధికారులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## వీధి కుక్కల దాడి మేకతో పాటు ఐదు పిల్లలు మృతి.. బాధితురాలి ఆవేదన

**ది 10 మే 2026. (మార్కాపురం బ్యూరో ప్రతినిధి) గిద్దలూరు పట్టణంలోని రాచర్ల రోడ్డు** గా కాలనీలో ఆదివారం విషాద ఘటన చోటుచేసుకుంది. వీధి కుక్కల దాడిలో రాగి రవణమ్మకు చెందిన ఓ మేకతో పాటు దాని ఐదు పిల్లలు మృతి చెందాయి. ఈ ఘటనతో బాధిత కుటుంబం తీవ్ర ఆవేదనకు గురైంది. బాధితురాలు రవణమ్మ మాట్లాడుతూ.. అప్పులు చేసి మేకలను పెంచుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నానని, కన్నబిడ్డల్లా చూసుకున్న మేకలను ఒక్కసారిగా వీధి కుక్కలు దాడి చేసి చంపివేశాయని కన్నీటి పర్యంతమైంది. ఈ ఘటన వల్ల దాదాపు లక్ష రూపాయల వరకు నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేసింది. "మా జీవనాధారమైన మేకలను కోల్పోయాం.. ఇప్పుడు కుటుంబాన్ని ఎలా పోషించాలో అర్థం కావడం లేదు. అధికారులు స్పందించి నన్ను ఆదు కోవాలని" అంటూ ఆమె బోరున విలపించింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇటీవల కాలంలో ఎస్టీ కాలనీలో వీధి కుక్కల బెడద రోజురోజుకు పెరుగుతోందని, గతంలో కూడా ఇటువంటి ఘటనలు చోటుచేసుకున్నాయని తెలిపారు. చిన్నపిల్లలు బయటకు రావాలన్నా భయపడే పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వీధి కుక్కల నియంత్రణ చర్యలు చేపట్టి ప్రజలను రక్షించాలని కాలనీ వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## దేవాంగపురి హిందూ ధర్మ సత్రంలో తొలి కార్యక్రమం నిర్వహణ





**చీరాల, మే 10 (క్రైమ్ కౌంటర్):**బాపట్ల జిల్లా చీరాల రూరల్ మండలం పరిధిలోని దేవాంగపురి గ్రామ పంచాయతీ వాసవి నగర్ కాలనీ హైస్కూల్ సమీపంలో పేద ప్రజల అంత్యక్రియల నిమిత్తం నిర్మించబడిన దేవాంగపురి హిందూ ధర్మ సత్రంలో తొలి కార్యక్రమం నిర్వహించారు. దేవాంగపురి వాసి దొంతముశెట్టి సత్యనారాయణ కుటుంబానికి సంబంధించిన కార్యక్రమం సత్రంలో మొదటిసారిగా జరిగింది. ఈ కార్యక్రమానికి చీరాల శాసనసభ్యులు మద్దూలూరి మాలకొండయ్య ముఖ్య అతిథిగా హాజరై సత్రాన్ని ప్రారంభించారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు అంత్యక్రియల సమయంలో ఇలాంటి సౌకర్యాలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని, గ్రామ అభివృద్ధిలో ఈ ధర్మ సత్రం ముఖ్య పాత్ర పోషిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.సత్రం నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్కరికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఎమ్మెల్యే మద్దూలూరి మాలకొండయ్యకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాంగపురి నాయకులు సిద్ది బుచ్చేశ్వరరావు, గ్రామ అధ్యక్షులు పృథ్వి లలిత మోహన్, సత్రం నిర్మాణ బాధ్యులు సజ్జా రేణుక కుమార్, పృథ్వి వెంకటేశ్వర్లు, సజ్జా శ్రీనివాసరావు, బూసి రాముబాబు, చీరాల వ్యవసాయ కమిటీ డైరెక్టర్లు సజ్జా శేషారత్నం, పింజల శైలజా, నాసిక శివాజీ తదితరులు పాల్గొన్నారు. చీరాల ఎమ్మెల్యే సహకారంతో సత్రం నిర్మాణం పూర్తయ్యిందని, భవిష్యత్తులో మరిన్ని ప్రజాపయోగ కార్యక్రమాలు చేపట్టాలని గ్రామ నాయకులు కోరారు.

## వేటపాలెం యన్ సి సి క్యాంపులో యువ ఆపదమిత్ర శిక్షణ





**వేటపాలెం, మే 10 (క్రైమ్ కౌంటర్):**వేటపాలెంలోని బీబీహెచ్ డిగ్రీ కళాశాలలో ఈ నెల 4వ తేదీ నుండి 13వ తేదీ వరకు నిర్వహిస్తున్న యాన్యువల్ ట్రైనింగ్ క్యాంప్ 4 ఎన్ సి సి శిబిరంలో యువ ఆపదమిత్ర స్కీమ్ ్రూమీ) ఆధ్వర్యంలో విపత్తు నిర్వహణపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. క్యాంపు కమాండెంట్ కల్నల్ గోపాల్ త్రిపాఠీ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ ఎన్.ఎస్. పరమార్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ శిబిరంలో 23వ బెటాలియన్ ఎన్సిసి బాలురు, బాలికల కేడెట్లకు డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌పై అవగాహన కల్పించారు.ఏడు రోజుల శిక్షణ కార్యక్రమంలో వరదలు, తుఫాన్లు, అగ్నిప్రమాదాలు, ఫస్ట్ ఎయిడ్, డి ఎల్ ఎస్ అండ్ సి పి ఆర్ , భూకంపాలు వంటి విపత్తుల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రాక్టికల్ మరియు థియరీ రూపంలో వివరించారు. ప్రాణనష్టం, ఆస్తి నష్టం, పంట నష్టం జరగకుండా ఎలా నివారించుకోవాలో కేడెట్లకు శిక్షణ ఇచ్చారు.పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాల నుండి వచ్చిన 146 మంది ఎన్సిసి కేడెట్లు ఈ శిక్షణలో పాల్గొన్నారు. విజయవాడ నుండి వచ్చిన మాస్టర్ ట్రైనర్స్ పి. నరేష్ (బాపట్ల జిల్లా), కె. పూర్ణ వెంకటేశ్వరరావు (కృష్ణ జిల్లా) శిక్షణ అందించారు.ఈ కార్యక్రమంలో సుబేదార్ మేజర్ నజీర్ అహ్మద్, క్యాంప్ అడ్జుటెంట్ మేజర్ బి.ఎస్.ఆర్.కే రాజు బోయిన, బిహెచ్ఎం రమేష్, వై. రామకృష్ణ, చే. సుబ్బారావు, టి. వెంకటేశ్వర్లు, ఆర్. శేషగిరి, ఎం. భూపతి, ఎస్.కె. ఫాతిమా, దివ్య, కిషన్ కుమార్ యాదవ్, రమేష్ యాదవ్, సుబేదార్ బలవీర్ సింగ్, సుబేదార్ సుభాష్ చందర్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు బాపట్ల జిల్లా కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్)

**- నడవలేని,మంచాలకు పరిమితం అయ్య, అనారోగ్యంతో బాధపడుతున్న వారిని ఎవ్వరు కూడా పి జి ఆర్ ఎస్ కు తీసుకురాకండి.**

**- పి జి ఆర్ ఎస్,కు ద్విచక్ర వాహనాల పై వచ్చే వారు తప్పని సరిగా హెల్మెట్ పెట్టుకొని రావాలి**

**- "మీకోసం టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1100" జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.**



**ది 10 మే 2026. (బాపట్ల బ్యూరో రెడ్డి వర ప్రసాద్)** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు బాపట్ల జిల్లా కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని పి జి ఆర్ ఎస్ హాల్ నందు ఉదయం 9 గంటల నుండి 10 గంటలవరకు గతంలో పి జి ఆర్ ఎస్ కు వచ్చిన అర్జీల పరిష్కరం పై వివిధ శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని, అనంతరం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజల నుంచి సమస్యల అర్జీలను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తప్ప కుండా హాజరు కావాలన్నారు. అర్జీదారులు అందజేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## దాడుల చరిత్ర జగన్‌ది.. ప్రజాస్వామ్య పాలన చంద్రబాబుది: బుద్దా వెంకన్న

విజయవాడ, మే 10: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సోషల్ మీడియా పోస్టులు, రాష్ట్ర శాంతిభద్రతలపై చేస్తున్న విమర్శలపై టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు బుద్దా వెంకన్న తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మీడియా స్వేచ్ఛ, పోలీసుల పనితీరు గురించి మాట్లాడే కనీస అర్హత జగన్‌కు లేదని స్పష్టం చేశారు. వైసీపీ సోషల్ మీడియా వికృత చేష్టలకు స్వయంగా జగన్ సోదరి వైఎస్ షర్మిల, వైఎస్ సునీతలే బాధితులని బుద్దా వెంకన్న గుర్తు చేశారు. జగన్‌తో విభేదించినందుకు వైఎస్సార్ బిడ్డ అని కూడా చూడకుండా ఆమె పుట్టుకపై నీచమైన పోస్టులు పెట్టించిన చరిత్ర జగన్‌ది అని విమర్శించారు. నాడు ఆ పోస్టులను సమర్థించి, ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని నీతులు చెబుతున్నారు? అంటూ ధ్వజమెత్తారు.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.